విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

వెల్ఫేర్ బోర్డు క్లెయిమ్‌లు పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం: భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న నలభైవేల క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా గురువారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవననిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ భవననిర్మాణ సంక్షేమ మండలి నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాల కోసం దారి మళ్ళించడంతో గత ఐదేళ్ళుగా వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం అయ్యిందన్నారు. కార్మికులు దాఖలు చేసుకున్న దాదాపు నలభై వేల క్లెయిమ్‌లు బోర్డులో పెండింగ్ లో ఉండిపోయాయని అన్నారు. ఇప్పటికే సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్న కార్మికశాఖకు వెల్ఫేర్ బోర్డు పనులు అప్పగించడంతో బోర్డు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయని సోమసుందర్ అన్నారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల పేరుతో వసూలు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్ళించే అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు.కార్మికుల ప్రమాద మరణానికి, సహజ మరణానికి, పెళ్ళికి, ప్రసూతికి, పిల్లల చదువులకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. కార్మికుల రెక్కలకష్టంతో సమకూర్చిన వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ భీమవరం ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో కార్మిక పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ భవననిర్మాణ వెల్ఫేర్ బోర్డును పటిష్టం చేయాలని, కొత్త కార్డులను జారీ చేయాలని, పాత కార్డులను నవీకరించాలని కోరారు.జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్లలో భవన నిర్మాణ కార్మికుల బ్రతుకు దుర్భరం అయిపోయిందని, ఇసుక విధానం కార్మికుల ఉపాధిని దెబ్బ తీసిందని , సిమెంట్, ఐరన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు కోడే సాయి బాలాజీ, మైలవరపు శ్రీరామ్ బాబు, తణుకు తాలూకా అధ్యక్షులు సాసుమిల్లి ఫల్గుణరావు, తణుకు పట్టణ అధ్యక్షుడు కొమ్మన విష్ణు, పట్టణ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు యార్లగడ్డ రాంబాబు, పాలకొల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి చొప్పా వెంకటేశ్వరరావు, వై.వి.ఆనంద్, భీమవరం పట్టణ నాయకుడు బోడపాటి శ్రీనివాస్, జి.కే.ఎస్.రావు యాతం కృష్ణ, ఎస్.నాగేశ్వరరావు, యు.కృష్ణ, కంకిపాటి రాజు, కొమ్రాజుల దుర్గాప్రసాద్, పళ్ళ శ్రీనివాస్, పసగాడ శ్రీనివాస్, బొడపాటి సత్యనారాయణ, భీమరాజు, కోలా సురేష్, గంటా సత్యనారాయణ, పరదేశి గోపి, మద్దుకూరి నాగ దుర్గారావు, బత్తిన జాన్ డేవిడ్, ఆకుల కృష్ణ కిషోర్, ఏ.శివశంకర్, బందారు నాగు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర

కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. గురువారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో భీమవరం, ఉండి నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రీ పోల్ ఏర్పాట్లన్నింటినీ నోటిఫికేషన్ రాక ముందే పూర్తి చేయాలని తెలిపారు. నోటికేషన్ విడుదలైన నుండి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తెచ్చే వరకూ సెక్టార్ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ శాఖ నుండి కూడా సెక్టార్ అధికారులు ఉంటారని, వీరిద్దరి మధ్య సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ సెక్టార్ అధికారులు పోలీస్ అధికారులతో కలసి వారి పోలింగ్ స్టేషన్లకు సంబంధించి, ఏ రూట్ ఎలా ఉంది, ఏది తక్కువ దూరం వస్తుంది, ఎంత సమయం పడుతుంది తదితర అంశాలతో రూట్ మ్యాప్‌లను తయారు చేసుకొని ఇవ్వాలని తెలిపారు. ఆర్డీవో కె.శ్రీనివాసులురాజు, జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి కెసిహెచ్. అప్పారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గా ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ యం.సన్యాసిరావు, భీమవరం, ఉండి నియోజక వర్గాల సెక్టారు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆసుపత్రి భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలను గురువారం ప్రారంభించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, నూజివీడు ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, నూజివీడు ఆర్డీవో భవాని శంకరి ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సభలో నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ రూ. 24 కోట్లతో ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించినట్టు తెలిపారు. జిల్లాలో ఏలూరు ఆసుపత్రి తర్వాత నూజివీడు ఆసుపత్రి ద్వితీయ స్థానంలో నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి గా ఉన్న నూజివీడు ఆసుపత్రి నూతనంగా నిర్మించిన 200 పడకల బిల్డింగ్ వల్ల 300 ఆసుపత్రిగా మారుతుందన్నారు. నూజివీడు ఆసుపత్రిలో అధునాతన చికిత్సలు జరుగుతున్నాయని,23 మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి ఏలూరు ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన కారుమంచి సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగన్ ఏం చేసినా ప్రజల కోసమే చేస్తారని, పేదలు ఆర్థికంగా చితికి పోకూడదని జగన్ ముఖ్య ఉద్దేశమన్నారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ హారిక మాట్లాడుతూ జగన్ స్వీకారం చుట్టారని తమ ప్రభుత్వానికి విద్యా,వైద్యం రెండు కళ్ళుగా ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, నూజివీడు మున్సిపల్ చైర్మన్ రామిశెట్టి త్రివేణి దుర్గా,పలువురు ప్రజాప్రతినిధులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు : ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచే గోదాంను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో భాగంగా సందర్శించినట్టు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోదాంను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్‌లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాం ను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట డి ఆర్ ఓ పుష్పమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీవిశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

సమాజంలో పౌరులందరూ హక్కులను పొందాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు : సమాజంలోని పౌరులు అందరూ తమ హక్కులను పొందాలని ఉంగు టూరు డిప్యూటీ తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్ అన్నారు. ఉంగుటూరు మండలం కైకరం దళితపేటలో గురువారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం పై డిప్యూటీ తహసీల్దార్ దుర్గాప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి సలగాల గోపి,కార్యదర్శి నాగేంద్ర, వీఆర్వో భీమవరం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఈవిఎంల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: ఓటుహక్కు వినియోగంపై ప్రతిఒక్కరిలో అవగాహన ఉండటంతోపాటు తప్పనిసరిగా తమఓటు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ ఎం. సూర్యతేజ అన్నారు. గురువారం బుట్టాయిగూడెం మండలం పివిటిజి గ్రామమైన ముంజలూరులో నిర్వహించిన ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాముఖ్యతను ఆయన విశదీకరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా(ఈవిఎం) ఓటు వినియోగించుకోవడంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు ఆయనతోపాటు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బొర్రంపాలెం బాలికలు

విశాలాంధ్ర-టి నరసాపురం: బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రాష్ట్ర స్థాయి ఎంటర్ పెన్యూర్ మైండ్ సెట్ డెవలెప్మెంట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎండి ఆలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీసి భవిష్యత్తులో గొప్ప వ్యాపార వేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయి అన్నారు.మార్చి 6వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ నాగకుమార్ ఆకస్మిక మృతి

ఏపీయుడబ్ల్యుజె సంతాపం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఎపీయుడబ్ల్యుజె ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్.వి. నాగకుమార్(54) ఆకస్మికంగా మృతి చెందారు. నాగకుమార్ ఆంధ్రభూమి బుట్టాయిగూడెం విలేఖరిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పలు ఛానళ్ళకు విలేఖరిగా పనిచేశారు. ఎపీయుడబ్ల్యుజె ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా శాఖ కోశాధికారిగా, సహాయ కార్యదర్శిగా, స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా యూని యన్‌కు సేవలు అందించారు. ఫ్రీ లాన్సర్ అక్రిడిటేషన్ మంజూరు కాగా, తెచ్చుకోవడానికి నాగకుమార్ బుధవారం విజయవాడ వెళ్ళారు. విజయవాడ బస్ కాంప్లెక్స్ లో వాష్ రూమ్‌కు వెళ్ళి, అక్కడ పడిపోయి మృతి చెందారు. నాగ కుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

గురువారం జంగారెడ్డిగూడెంలో నాగకుమార్ నివాస గృహం వద్ద పార్థీవ దేహాన్ని పలువురు యూనియన్ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. పాత్రికేయుడిగా ఏజన్సీ, మెట్ట ప్రాంతాల్లో నాగ కుమార్ విశేష సేవలు అందించారని ఐ.జె.యు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ అన్నారు. నాగ కుమార్ మృతి పాత్రికేయ లోకానికి తీరని లోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిటికేబుల్ ఎం.డి పాలపర్తి శ్రీనివాస్, సిటీ డిజిటల్ నెట్వర్క్ ఎం.డి చిన్ని హరీష్ గుప్త, ఎపీయుడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.వి.భాస్కరరావు, జిల్లా కోశాధికారి జక్కుల దాసు, సహాయ కార్యదర్శి కే.వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.వి. రమణారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.రామకృష్ణ, జర్నలిస్టులు నాగసూరి బాల సుబ్రహ్మణ్యం,దుర్గారావు, పి.గణేష్, టీ.లెనిన్, వి.శ్రీనివాస్, కమల్, సాయి నరసింహాచార్యులు, మామిడిశెట్టి శ్రీరామ్ ప్రసాద్, కాంతినాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ స్మశాన వాటికలో నాగ కుమార్ పార్థీవ దేహానికి అంత్యక్రియలు జరిగాయి. కాగా నాగ కుమార్ మృతికి ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు.

సమాచార శాఖ సంతాపం

సీనియర్ జర్నలిస్ట్ ఎల్.వి. నాగకుమార్ ఆకస్మిక మృతి పట్ల జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, డివిజనల్ పౌర సంబంధాధికారి సిహెచ్.దుర్గా ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. ఎల్.వి. నాగకుమార్ జర్నలిజంలో తనదైన ముద్ర వేసుకున్నారని, ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటన్నారు. ఎల్.వి. నాగకుమార్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-ఏలూరు: గంజాయి సరఫరా, వినియోగించే వారిపై 6 నెలల పాటు కనీస జైలుశిక్ష, ఇతర చట్టపరమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్(ఎన్ సిఓఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. గంజాయి నియంత్రణ డ్రగ్స్ అక్రమ రవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్పి డి. మేరీప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నియంత్రణలో నిఘా పెంచడంతోపాటు గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్ధాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గంజాయి వినియోగం డిమాండ్ తగ్గించే దిశగా పటిష్టమైన చర్యలు ఉండాలన్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలతో పాటు విద్యార్థి దశలోనే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్ధులకు అవగాహన పరిచి చెడు అలవాట్లపై యువత పెడదోవ పట్టకుండా చూడాలన్నారు. ఇందుకు హైస్కూలు పాఠశాల ఉపాధ్యాయులు, పిడిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎస్ఇబి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అనుమానాస్పద కేసుల్లో పట్టుబడిన వారికి డ్రగ్ అడిక్షన్ సెంటర్లలో ఒకరోజుపాటు అవగాహన, కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పి డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ గంజాయి రవాణా, సరఫరా, వినియోగం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం అదనపు ఎస్పి నక్కా సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి జిల్లామీదుగా రవాణా జరుగుతున్నదని దానిని అరికట్టేందుకు పూర్తిస్థాయి దాడులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, కమిటీ సభ్యులు దేవి, దీక్షత, డాక్టర్ చంద్రహాస్, డి. ధనిష్టబత్తుల, అడ్వకేట్ కె. సత్యనారాయణ, డిఇఓ ఎస్. అబ్రహం, ఉప రవాణా కమిషనరు ఎస్. శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందం మేరకు కార్మిక సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన జీవోలను తక్షణం అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం భజంత్రీ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్, జనవరి మాసాలలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 2 జీవోలు విడుదల చేసిందన్నారు. 17 రోజుల సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్లకు సంక్రాంతి పండుగకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1000 చొప్పున ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న హెల్త్ అలవెన్సులు, విలీనమైన 7 పంచాయతీ సిబ్బంది జీతాలు, శానిటేషన్ వర్కర్లకు మార్చిలో చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏలూరు నగర పాలక సంస్థలో శానిటేషన్ సంస్థలో పనిచేస్తున్న వర్కర్లకి రూ.15 వేల జీతం ఉన్న కారణంగా ప్రభుత్వ పథకాలు, వారి కుటుంబ పెన్షన్లు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి శానిటేషన్ వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సిబ్బందికి పనిముట్లు అంద చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.శివకుమార్, దొడ్డి గర్ల నాగబాబు, కిలారి వెంకన్న బాబు, బట్టు కృష్ణ, పేదారి వంశి, సొలోమోన్ రాజు, డి రవీంద్ర, కారే మరియ దాస్, బట్టు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సర్వేకు సహకరించండి

జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు

విశాలాంధ్ర -భీమవరం: చిన్న, మధ్య తరహా పరిశ్రమల పని తీరును మెరుగు పరుచుటకు, అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం నిర్వహించనున్న సర్వేకు ఎం ఎస్ ఎం ఈ లు సహకరించాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాంప్ ద్వారా జిల్లాలోని అన్ని యమ్ యస్ యమ్ ఈ లను సర్వే చేయడం జరుగుతుందన్నారు. తయారీ, సేవ, వాణిజ్య రంగాల్లోని అన్ని యం యస్ యమ్ ఈ లను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకు రావడం జరుగుతుంది అన్నారు. వీటిని ఏపీ యమ్ యెస్ యెమ్ ఈ వన్ పోర్టల్‌కు అనుసంధానించడం, నమోదు కాని వ్యాపారాలను నమోదు చేయడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సర్వే కోసం యమ్ యస్ యమ్ ఈ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ యాప్‌ను రూపొందించినట్టు తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి మార్చి 20 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాలలో వార్డ్ అమెనిటీ సెక్రటరీస్ ద్వారా సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వేలో గుర్తించిన నమోదు కాని యమ్ యస్ యమ్ ఈలకు అవగాహన శిబిరాలను నిర్వహించి ఉద్యం లేదా ఉద్యం అసిస్ట్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. యమ్ యస్ యమ్ ఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వే టీమ్ కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయవలసినదిగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

కడుపునొప్పి తాళలేక పురుగుమందు తాగి మృతి

విశాలాంధ్ర - ముసునూరు: కడుపునొప్పి తాళలేక వ్యక్తి పురుగుల మందు సేవించి చనిపోయిన సంఘటన ముసునూరు మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముసునూరు మండలం వలసపల్లి గ్రామానికి చెందిన మల్లినేని లక్ష్మణరావు కుమారుడు మల్లినేని సురేష్ (38) బుధవారం అతిగా కడుపు నొప్పి రావడంతో ,ఏం చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో పురుగుల మందు సేవించగా,కుటుంబసభ్యులు గమనించి, ఏలూరు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. 13 సంవత్సరాల క్రితం వివాహం జరగగా ఇరువురు పిల్లలున్నారు. భార్య మల్లినేని శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.వాసు తెలిపారు.

రామాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రతి ఒక్కరిలో భక్తి భావాలు ఉండాలని గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం గోపీనాథ్ పట్నం గ్రామ దళిత పేటలో నూతన రామాలయ నిర్మాణానికి ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు దంపతులు భూమి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల సర్పంచుల చాంబరు అధ్యక్షులు పుత్సకాయల విష్ణుమూర్తి, గంటా లక్ష్మణరావు ,రామాలయం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన

విశాలాంధ్ర-ఆచంట: ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన అందిస్తున్నారని మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆయన క్యాంపు కార్యాలయం తూర్పు పాలెం లో పండిత విల్లూరు, కోడూరు గ్రామాలకు సంబంధించి 50 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు గురువారం నివేశన ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ నిరంతరం పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్ ఆలోచిస్తారని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధికి కృషి చేస్తానని త్వరలోనే రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఎటువంటి ఆధారం లేకుండా ఎదురుచూస్తున్న కాలనీవాసుల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రంగనాథరాజుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ,మండల ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదవాని సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం

విశాలాంధ్ర - కైకలూరు : అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతి గ్రామంలోను ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రతి పేదవాని సొంత ఇంటి కలను నిజం చేస్తూ నూతన కాలనీ నిర్మిస్తూ, కైకలూరుకే తలమాని కంగా నూతన రాజధానిగా వైఎస్ ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్ నిలుస్తుందని దీనిని ప్రతిష్టాత్మకంగా గ్రేటర్ కమ్యూనిటీ తరహాలో నిర్మిస్తూ కాలనీలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరులోని వైయస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో నూతన ఇళ్ల స్థల లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు 243 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదవారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, ఎంపీటీసీలు మంగినేని రామకృష్ణ, బోడిచర్ల స్వాతి, పట్టపు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పని చేస్తున్నారని ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్నంలోని వైసిపి నుండి నియమితులైన నూతన కమిటీ గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో మరొకసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని వెల్లడించారు. నిరంతరం ముఖ్యమంత్రి ప్రజా సేవలోనే ఉన్నారని, ఆయన అండదండలతోనే భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నవరత్న పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మోటుపల్లి గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్రా మొబైల్ వ్యాన్లు పంపిణీ

విశాలాంధ్ర - కైకలూరు : తన మీద తనకు నమ్మకం పొందేలా తనలో ధైర్యాన్ని నింపుతూ తన కాళ్ళ మీద తాను నిలబడి తన స్వయం ఉపాధిని మరింత మెరుగు పరిచేలా నూతన ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్‌ను అందించటం చాలా సంతోషంగా ఉందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిష్ ఆంధ్రా హబ్ ద్వారా 13.00 లక్షల విలువ గల నూతన ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్‌ను అందించే కార్యక్రమంలో పాల్గొని... రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కాళ్లపాలెం చెందిన మధుకృష్ణ కు నమూనా తాళమును అందచేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అడివి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, కాళ్లపాలెం ఎంపీటీసీ పేటేటి రామకృష్ణ , గంగుల వేణు, చావలిపాడు శ్రీను, ఫిషరీస్ ఏడి, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పేరేది?

విశాలాంధ్ర-చాట్రాయి: చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ చెలికాని అనూష పేరుకు చోటు లేకపోవడం చర్చినీయాంశమవుతోంది. ముఖ్యమంత్రి జగన్ తన పాలనా కాలంలో మహిళలు, దళితులు, బలహీన వర్గాల వారికి గిరిజనులకు గొప్ప గొప్ప అవకాశాలు కల్పిస్తున్నానని ఎన్నడూలేని గౌరవాన్నిస్తున్నానని గోరంత కొండంతలుగా ప్రచారం చేస్తున్నా ఆచరణలో అడుగు ముందుకు వేయడం లేదు అనడానికి ఈ యదార్థ సంఘటన అద్దం పడుతుందని పలువురు అంటున్నారు. వైసీపీ కంచుకోట అయిన చాట్రాయి మండల పరిషత్ లో పాలకవర్గం పేర్లు ఒక పట్టిక పైన నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పేర్లు మరో పట్టిక పైన నమోదు చేశారు.వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధి, విద్యావేత్త, జెడ్పీటీసీ చెలికాని అనూష పేరు మాత్రం ఎక్కడా పేరులేకపోవడం గమనార్హం. ఇదే విషయమై ఎంపీడీవో మంగ కుమారుని విశాలాంధ్ర వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ తాను కొత్తగా ఇటీవలే వచ్చానని జెడ్పీటీసీ పేరు నమోదు చేయిస్తామని తెలిపారు.

లోవోల్టేజి సమస్య పరిష్కరించిన అధికారులు

- విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలో లోవోల్టేజి సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని నివాసాలకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేదు. దీంతో వేసవిలోనూ, పలు సందర్భాలలోనూ లోవోల్టేజి సమస్య తలెత్తి వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను విశాలాంధ్ర పలు కథనాలలో వెలుగులోకి తెచ్చింది. దీనిపై స్పందించిన అధికారులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని అధికారులు నిలబెట్టుకున్నారు. గ్రామంలో 40 కెవి ట్రాన్స్‌ఫార్మర్లు నాలుగింటిని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో 150 నివాసాలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ నాలుగ ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల 600 కనెక్షకు లోవోల్టేజి సమస్య ఉండదని అధికారులు తెలిపారు. సమస్య పరిష్కరించిన అధికారులను వినియోగదారులు అభినందిస్తున్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 136 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించారు. ఈ కేంద్రానికి ఏడుగురు ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రతిభా జూనియర్ కాలేజీలో 188 మంది పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించారు. ఈ కేంద్రంలో 15 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో కేంద్రాల వద్ద విద్యార్థుల కోసం శిబిరం ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కోసమే చంద్రబాబు, పవన్ కలిసి పోటీ

- జనసేన నాయకుడు మాజీ మంత్రి కొత్తపల్లి

విశాలాంధ్ర-మొగల్తూరు: రాష్ట్ర అభివృద్ధి కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా పోటీ చేస్తున్నారని జనసేన నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. గురువారం నవ్వుల్తురు టీ ఆర్ కె కార్ బజార్ నందు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జనసేన కూటమి తాడేపల్లిగూడెం బహిరంగ సభ విజయవంతమైందని ఆ సభను చూసి వైసిపి మాజీమంత్రి పేర్ని నానికి అంత భయం ఎందుకని ప్రశ్నించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎటువంటి స్వార్థం లేకుండా రాజకీయాలు చేస్తున్నారని పొత్తులో భాగంగా జనసేనకు 24 సీట్లు కేటాయిస్తే పవన్ కళ్యాణ్ కు చంద్రబాబుకు లేని ఇబ్బంది వైసీపీ నాయకులకు ఏమిటని అన్నారు. పవన్ కళ్యాణ్ జెండాలు మోయిస్తున్నారు అనే ముందు కమ్యూనిస్టు ,కాంగ్రెస్ పార్టీల జెండాలు మీరు మోసిన రోజులు గుర్తు చేసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ 24 సీట్లు తీసుకుంటే మీకు ఎందుకు 23 సీట్లు తీసుకుంటే మీకెందుకు నామినేషన్ల సమయానికి మీ పార్టీకి 175 స్థానాల్లో అభ్యర్థులు ఉంటారో లేదో చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంకె రామకృష్ణ, బర్రె రామస్వామి, దంపనబోయిన సత్యనారాయణ, దేశంశెట్టి శ్రీనివాస్,మైలబత్తుల రాంబాబు, దొంగ స్వామి, ముక్కు పుల్లయ్య నాయుడు, మెండె రాజేష్, దాసరి నాగరాజు, గుడాల చింతన్న, తదితరులు ఉన్నారు.

మంచినీటి పైపులైను పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కైకలూరు : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని నత్తగుల్లపాడు,రామవరం గ్రామాలలో రూ: 31.20 లక్షల నిధులతో మంజూరై నిర్మించబోతున్న మంచి నీటి పైపు లైను పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబి,వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం

విశాలాంధ్ర- పాలకోడేరు: రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 18 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు మండలంలో ఉన్న పదకొండు ప్రభుత్వ పాఠశాలలు,రెండు ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 645 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖాధికారి-1 పెనుమత్స వెంకట శివ నాగరాజు తెలియ జేశారు.వీరందరికీ పాలకోడేరు, మోగల్లు, గొల్లలకోడేరు, విస్సాకోడేరు శృంగవృక్షం ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా కేటాయించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల లలో చదివే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు అందుకోసం ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖకారి తెలిపారు.

జనసేన, టిడిపి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడతారు

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

విశాలాంధ్ర-పోడూరు: రాబోయే ఎన్నికలలో జనసేన, టీడీపీ ప్రభుత్వానికి పట్టం కట్టటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ పేర్కొన్నారు. ఆచంట నియోజకవర్గం లో పీతాని చేస్తున్న ఇంటింటి పాదయాత్రలో భాగంగా గురువారం పోడూరులో ప్రధాన వీధులలోనూ, గరగలమ్మ గుడి సెంటర్, వెలగలమ్మ చెర్వు ప్రాంతాలలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి పాదయాత్ర జరిపారు. పీతాని పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు హారతులు పడుతూ పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఒక్కటయ్యారని అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, టిడిపి పోడూరు మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి బొక్కా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన సభతో నిరాశలో జగన్

విశాలాంధ్ర-పెదవేగి: తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, లక్షలాదిగా తరలి వచ్చిన టిడిపి, జనసేన కార్యకర్తల ఉత్సాహం చూసి వైసిపి అగ్ర నాయకుడు నుంచి కార్యకర్తలు సైతం నిరాశలో కుంగి పోయారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు..వైసీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయని, రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని, టీడీపీ జనసేన చేతులు కలిపింది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదని అన్నారు. జగన్ లాగా ప్రజల సొమ్ము దోచుకోకుండా, సంక్షేమ పథకాలు నిజాయితీ గా అమలు చేస్తామని, సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, తెలిపారు.

ఏలూరు అసెంబ్లీలో వైసీపీ ఖాళీ

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో సైకో సీఎం జగన్ అధర్మ పాలనలో ఇమడలేక, కనీస గౌరవ మర్యాదలు దక్కక ఎంతోమంది వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరుతున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఉన్నారు. ఏలూరు కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావుతో పాటు మాజీ కార్పొరేటర్లు కౌలూరి చంద్రశేఖర్, మాగంటి హేమ సుందర్, పిలగల ప్రకాష్‌లు అధికార వైసిపికి రాజీనామా చేసి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఏలూరు పవర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన సీఎం జగన్ హయాంలో ఏ ఒక్క వర్గానికి రక్షణ లేకపోగా, కనీస గౌరవ మర్యాదలు కరువయ్యాయని అన్నారు. త్వరలో మరో 18 మంది కార్పొరేటర్లు టిడిపిలోకి రానున్నారని, దాంతో ఏలూరు నియోజకవర్గంలో వైసిపి పూర్తిగా ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో కవులూరి చంద్రశేఖర్, పిలగల ప్రకాష్, మాగంటి హేమసుందర్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ వేడుకలు

విశాలాంధ్ర- తాళ్ళపూడి : స్వర్ణ భారతి స్కూల్ నిర్వాహకులు రామకృష్ణ రాజు ఆధ్వర్యం లో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పద్మ సైన్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులచే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

నిధులు మావి పోటీలో మీవా?

- ప్రపంచ స్థాయిలో భారత్‌కు ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర - సీతానగరం: నిధులు మావి పోటీలో మీవా అంటూ అసెంబ్లీ కన్వీనర్ నీరుకొంద వీరన్న చౌదరి అన్నారు. మండలంలోని సీతానగరం ప్రధాని బస్టాండ్‌లో భాజపా అసెంబ్లీ కన్వీనర్ నిరుకోంద వీరన్న చౌదరి పార్టీ పిలుపు మేరకు ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆటోలో తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ఆర్‌బి కే , సచివాలయాల పై కనీసం ప్రధాన మంత్రి మోడీ పోటీలో వేయడం లేదు అని అన్నారు. మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా 18కిమి రోడ్డు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ లేకపోయింది కానీ కేంద్రం నాలుగు వేల కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మించింది అని అన్నారు. ఒకప్పుడు మండలంలో కొండలు ఉండేవి అని చెప్పుకునేలా దోచేశారు అని అన్నారు. ప్రపంచ స్థాయిలో 5వ స్థానంలో మన భారతదేశాన్ని నిలబెట్టిన ఘనత ప్రధాని మోడీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఇంఛార్జి ఏ పి అర్ చౌదరి, మండల కన్వీనర్ జయరామ్, యువ మూర్ఛ నగేష్, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-కొవ్వూరు : లీప్ సంవత్సరం సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షులు ఆదేసుసారం వాసవి క్లబ్ కొవ్వూరు ఆధ్వర్యంలో గురువారం బియ్యం పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వలివేటిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నాలుగు సంవత్సరాలకు వచ్చే లీప్ సంవత్సరం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు, సత్యవతి నగర్ లో ఉన్న రక్షక గణపతి మందిరానికి అన్నదాన నిమిత్తం26 కేజీలు, మదర్ తెరిసా అనాథాశ్రమానికి 26 కేజీలు, వాత్సల్య వృద్ధాశ్రమంకు 26 కేజీలు, టోల్గేట్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన నిమిత్తం 26 కేజీలు సంస్కృత పాఠశాల శివాలయంలో అన్నదాన నిమిత్తం 26 కేజీలు రావణ బ్రహ్మ శివాలయంలో అన్నదానం నిమిత్తం 26 కేజీలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వలివేటి ప్రసాద్, వాసవి క్లబ్ కొవ్వూరు గలక్సీ చైర్మన్ మద్దుల వీర వెంకట సత్యనారాయణ, క్యాబినెట్ కోశాధికారి పలుకురి రామారావు, వాసవి క్లబ్ కొవ్వూరు అధ్యక్షులు దేవతు కృష్ణ ప్రసాద్ కార్యదర్శి రాఘవ రమాకాంత్ కోశాధికారి సత్యవరపు గురునాద్ కొత్త సురేష్ కుమార్ పెరుమాళ్ళ వీరాశ్వరరావు నాగుబండి గంగరాజు పాల్గొన్నారు.

తీరాలు దాటుతున్న ఎర్ర కాలువ ఇసుక

విశాలాంధ్ర- నల్లజర్ల : నల్లజర్ల మండలం నవీపేట గ్రామంలోని పోతవరం ఎర్ర కాలువ లో నుండి ఇసుక యథేచ్ఛగా రోజూ 30 లేదా 40

ట్రాక్టర్ల 12 టైరు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నది. గ్రామంలోని వారి అవసరాలకు ఇసుక దొరకడం లేదు. జగనన్న కాలనీల కోసమని చెప్పి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి అధిక రేట్లు వసూలు చేస్తున్నారు. ట్రాక్టర్లతో ఇసుక తరలించి అధిక రేటుకు విక్రయిస్తున్నారు. గ్రామంలో ఎవరైనా పేదలు ఇసుకను ఇంటి అవసరమై తెచ్చుకుంటే వారి మీద చర్యలు తీసుకుంటున్నారు కానీ ఇతర గ్రామాలకు తరలించుకుపోతున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

నాలుగు లక్షల మందికి ఉద్యోగాల్చిన ఘనత జగన్‌దే

విశాలాంధ్ర - తాళ్ళపూడి : వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి తద్వారా నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి జగనన్నకే దక్కిందని కొవ్వూరు వైకాపా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. గురువారం తాళ్ళపూడిలో వలేంటీర్లకు వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే తలారి, రాజమండ్రి పార్ల మెంటరీ వైకాపా ఇంచార్జి గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. తలారి మాట్లాడుతూ నాయకులకంటే ఎక్కువ ప్రాధాన్యత జగనన్న వలంటీర్లకే ఇచ్చారని తెలిపారు. ప్రతి 50 కుటుంబాలకు జరిగిన సంక్షేమం మరో సారి ప్రజలకు గుర్తు చేసి జగనన్న ప్రభుత్వాన్ని మరో సారి గెలిపించే దిశగా కృషి చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వంలోనే ప్రజలకు మంచి జరిగిందని, జగనన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి పక్షాలు అధికారం లో వున్నప్పుడు సంక్షేమాన్ని ఎందుకు అందించ లేకపోయారని ప్రశ్నించారు. . తాళ్ళపూడి మండలం లో 210 మంది వాలెంటీర్లుండగా తాళ్ళపూడి, అన్నదేవరపేట గ్రామాల వలేంటీర్ల ఇద్దరికి వజ్ర, మరో ఐదుగురికి రత్న అవార్డులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, వైస్ ఎంపీపీ కోదటి కనకం, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మొరార్జీ దేశాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కొత్తపేట : భారత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ 1896 ఫిబ్రవరి 29న గుజరాత్ రాష్ట్రంలో బల్సార్ జిల్లాలో భీడేలీ గ్రామంలో జన్మించారని, దేశానికి 4వ ప్రధానిగా 1977 మార్చి 24 నుండి 1979 జులై 26 వరకు పని చేసారని తెలిపారు. ముంబాయిలో విల్సన్ కాలేజిలో విద్యాభ్యాసం పూర్తి చేశారని, జనతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారని తెలిపారు. ది స్టోరీ ఆఫ్ లైఫ్ అనే గ్రంథాన్ని రచించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

4వ రోజు అమరేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని ఇర్రిపాకలో నిర్వహిస్తున్న కోటి పార్థివ శివలింగ మహరుద్రాభిషేకం కార్యక్రమంలో 4వ రోజు గురువారం శ్రీ శృంగేరి శ్రీ వీరుపాక్ష పీఠాధిపతులు శ్రీ జగద్గురు గంభీరానంద భారతీ మహాస్వామి పాల్గొన్నారు. టిడిపి నేత జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు కోటి పార్థీవలింగ మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా 4వ రోజు విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, సౌర హెూమం, వంటి పూజలతో పాటు అమరేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని ఈ పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు.

పారిశుధ్య నిర్వహణపై అంత నిర్లక్ష్యమా?

విశాలాంధ్ర - పెద్దాపురం : పట్టణ పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై శానిటరీ, ఇంజినీరింగ్ అధికారుల వ్యవహార తీరుపై పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ మండిపడింది. పారిశుధ్య నిర్వహణపై అధికారులు ఇంత నిర్లక్ష్యమా..? సభ్యులు అడిగితేనే ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్లు, పైపులైన్ల నిర్వహణలో ఇంజినీరింగ్ అధికార్ల అలసత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, ఆరెళ్లి వీర్రాఘవులు, పప్పుల దుర్గారావులు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందన్నారు. పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉన్నారంటే స్థానికంగా కొంతమందిని తీసుకుని పారిశుధ్య పనులు మెరుగుపర్చాలని పలు సమావేశాల్లో చెబుతున్నా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారంటూ కౌన్సిలర్ ఆరెళ్లి వీర్రాఘవరావు మండిపడ్డారు. కమిషనర్ కెవి పద్మావతి సమాధానం ఇస్తూ ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే పారిశుధ్య పనులు నిర్వహించే వీలుందని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్లో సిబ్బందిని తీసుకునే అవకాశం లేదన్నారు. పప్పల దుర్గారావు మాట్లాడుతూ దీని కారణంగా పారిశుధ్య పనులు గాలికి వదిలేస్తారా..? కనీసం వారానికి ఒక్కసారి మూకుమ్మడిగా నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా సభ్యులు అడిగితేనే నిర్వహిస్తారా..? అని అధికారులను నిలదీశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదురాజు మాట్లాడుతూ ఫ్రైడే రోజున తప్పని సరిగా సామూహికంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని, వార్డు శానిటరీ మేస్త్రీ పరిధిలో డ్రైడే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ శానిటరీ నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవరిస్తే సహించేది లేదన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో గ్యాంగ్ వర్క్ చేసేవారని ఇప్పుడు ఎందుకు అలా గ్యాంగ్ వర్క్ పెట్టి పారిశుధ్య పనులు నిర్వహించడం లేదన్నారు. తక్షణమే పారిశుధ్య పనులు మెరుగుదలకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక మెయిన్ రోడ్లు ఆంజనేయస్వామి గుడి వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్య వైఖరి సరి కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ తాటి కొండ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మా వార్డులో డ్రెయిన్ కల్వర్టులు నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారుల తీరు చాలా దారుణంగా ఉందని ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన వెలిబుచ్చారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆ వార్డులో పనులు టెండర్ దశలో ఉన్నాయని, సత్వరమే వార్డులో కల్వర్టు. డ్రెయిన్ నిర్మాణాలపై ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. పైపులైన్ల ఏర్పాటు, డ్రెయిన్ల నిర్మాణాలపై ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్య వైఖరి సరికాదరని సభ్యులు ధ్వజమెత్తారు. ఇంజినీరింగ్, శానిటరీ అధికారులపై తీరుపై కౌన్సిల్ సభ్యులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తడంతో సమావేశం వాడీవాడిగా కొనసాగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా స్థలాలను గుర్తించి వాటికి రక్షణ కల్పించాలని వైస్ చైర్మన్ సాయి ప్రసాద్, చైర్ పర్సన్ తులసీ మంగతాయారులు ఆదేశించారు. పట్టణం దోమల బెడద ఎక్కువ ఉందని సత్వరమే అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయించి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజును ఆదేశించారు. అనంతరం పలు అంశాలపై వాడివేడి చర్చ సాగింది. ఈ సమావేశంలో కమిషనర్ కెవి మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ ఆదినారాయణ, ఆర్ఎ చంద్రశేఖరం, కౌన్సిలర్లు తులికి సత్యభాస్కర్, విడదాసరి రాజా, పెంటకోట సత్తిబాబు, పేరింశెట్టి అంబిక, గడపా రామలక్ష్మి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ. వాసంశెట్టి గంగతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం ప్రచారం చేద్దాం

విశాలాంధ్ర - పెద్దాపురం : ఎన్నికల శంఖారావం పేరుతో నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలవాలని పార్టీ నాయకులకు పెద్దాపురం టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరేందుకు ఎవరు ముందుకొచ్చిన చేర్చుకునేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. పెద్దాపురం క్యాంపు కార్యాలయం ఆవరణలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన నియోజక వర్గ టీడీపి నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం ఏ విధంగా చేపట్టాలి, ఎలా ప్రజల వద్దకు వెళ్ళాలి, నోటిఫికేషన్ ముందు, వచ్చిన తర్వాత ప్రచారం చేసే తీరును చినరాజప్ప వివరించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాబోతుందని, మంచి మెజారిటీతో గెలిపించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. తన మీద నమ్మకం ఉంచి చంద్రబాబు, లోకేశ్ తిరిగి తనకు టిక్కెట్ ఖరారు చేసినందుకు చంద్రబాబుకు మరోసారి చినరాజప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో మాజీ మునిసిపల్ చైర్మన్ టీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాజా సూరి రాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, పెద్దాపురం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించాలంటూ సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : బిజెపిని గద్దెదించాలంటూ సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కార్యాలయం నుండి నగర పురవీధుల గుండా ఆ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు బుగతా బంగార్రాజు ఆధ్వర్యంలో నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ దేశంలోని మోదీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి కొనసాగుతుందని రాష్ట్రాల్లో కూడా ముఖ్యమంత్రులను సైతం కేంద్రం ప్రభావితం చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని మోడీ ప్రభుత్వాన్ని ఆయన దుయ్య పట్టారు. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమిని బలపరచాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులపై కేసులను బనాయిస్తూ పరిపాలన కొనసాగించడం మోడీకే దక్కిందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని మోడీకి మద్దతు ఇస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీతో పాటు అధికార పార్టీ అయినా వైసీపీ పార్టీని కూడా గద్దెదించాలని, వామపక్షాలను బలపరచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏగుపాటి అర్జునరావు, మానుకొండ లచ్చబాబు, సామిరెడ్డి నారాయణమూర్తి, కే మూర్తి, అధిక సంఖ్యలో సీపీఐ ఎంఎల్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెండా పీకిన దుండగులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో బిజెపి జెండాను పీకి పారేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇటీవలే కాలంలో నూతనంగా జెండా స్థూపాన్ని నిర్మించి, పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. బిజెపికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక గుర్తు తెలియని దుండగులు జెండా స్థంభంను వంచి, జెండాను పక్కన ఉన్న మురికి కాలువలో పడేయడం దారుణమని అన్నారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. ఈ దుర్మార్గమైన చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల పార్టీ శ్రేణులతో కలిసి ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కురాకుల రాజా, పట్టణ అధ్యక్షుడు రెడ్డి లోవరాజు, ఏనుగు సుబ్రహ్మణ్యం, పతివాడ వెంకటేశ్వరరావు, కోట నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ముగ్గురు మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపన

విశాలాంధ్ర - మండపేట : ప్రజల ఆకాంక్ష మేరకు మండపేట పట్టణంలో త్వరలో మరో ముగ్గురు మహానుభావుల విగ్రహాలు ప్రతిష్టించి వారి చిరకాల కోరిక నెరవేర్చనున్నామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. నిమ్న జాతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తన జీవితాన్ని దారపోసిన జ్యోతిరావు పూలే, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పట్ల పోరాటానికి దిగి తన జీవితాన్ని త్యాగం చేసిన సర్దార్ వంగవీటి మోహనరంగా, ఎమ్మెల్యే గాను, గుప్తదాతగా మండపేట నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ వీవీఎస్ఎస్ చౌదరిల కాంస్య విగ్రహాలను మెయిన్

రోడ్డులో నెలకొల్పడానికి గత నెల కౌన్సిల్లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆమోదింప చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురి మహనీయుల విగ్రహాలను స్థానిక ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. గురువారం బీసీ, ఓసీ సంఘాల నాయకులతోను, చౌదరి అభిమాన నాయకులతో కలిసి ఆయన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు కోన సత్యనారాయణ, రెడ్డి రాధాకృష్ణ, పిల్లి గనేశ్వరరావు, జిన్నూరి సత్య సాయిబాబాలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ విగ్రహాలు ఏర్పాటుకు సంబంధించిన పనులను శనివారం మొదలు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామని, ఆ రోజున అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి శ్రీనివాస్, మందపల్లి రవి కుమార్, మెండు బాపిరాజు, పేపర్తి సాంబు, పెంకే గంగాధర్, పంపన శ్రీనివాస్, ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, రామోజి కృష్ణ, కొప్పిరెడ్డి కృష్ణ, కోళ్ళ శ్రీనివాస్, పిఠాపురం సత్యనారాయణ, పెంకే వెంకట్రావు, పాలంకి కమల, మల్లువలస గణపతి, పులగం శ్రీనివాస్, ఈలి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని ఏఈఆర్ఓ, తహసీల్దార్ వారి ఆధ్వర్యంలో, ఎస్‌డబ్ల్యూఇఇపి2024 ఈవీఎంల అవగాహన కార్యక్రమంలో భాగంగా పివో, ఎపివోగా విధులు నిర్వహించనున్న మహిళా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు సంబంధించిన సమావేశం ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వెంకట రామయ్య, తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు ఎన్నికల నిర్వహణ పారదర్శకతతో నిర్వహించవలసి వుంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగియుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు, పివి ప్రసాద రావు, యంఈఓ పచ్చా సాహెబ్, మండల ఈవీఎం మాస్టర్ ట్రైని ఎస్. ప్రసాద్, మండలంలోని మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్మోహిని కేశవ స్వామికి లక్ష రూపాయల విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలీ గ్రామంలోని వెలిసిన పురాతనమైన దేవాలయాల్లో విశిష్ట కలిగిన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. ఆలయంలో ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు స్వామి వారు దర్శనం ఇస్తారు. విజయవాడ పట్టణానికి చెందిన నల్లమోతు విశ్వనాథరావు జగన్మోహినీ కేశవ స్వామి అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా కార్యనిర్వహణ అధికారి బి కృష్ణ చైతన్య స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రలలో సత్కరించారు.